వీణవంకలోని తన ఇంటికి వచ్చిన దళితబంధు లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

దళితబంధు కోసం కొట్లాడుదాం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కలిసి పోరాడుదాం
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి
- లబ్ధిదారులకు ఫోన్ ద్వారా భరోసా

వీణవంక, అక్టోబర్ 28: దళితబంధు రెండో విడుత నిధుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడుదామని, లబ్ధిదారులతో కలిసి తాను పోరాటం చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. మొదటి విడుతలో డబ్బులు వచ్చి రెండో విడుత సాయం రాని లబ్ధిదారులు కొందరు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలవడానికి సోమవారం ఆయన ఇంటికి రాగా, సమయానికి ఆయన అక్కడ లేకపోవడంతో నిరసన తెలిపారు. మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి వెంటనే అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. దళితబంధు లబ్ధిదారుల కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. దళిత బంధు విషయంలో కాంగ్రెస్ నాయకుల మిమ్మల్ని కావాలనే రెచ్చగొడుతున్నారనే విషయాన్ని లబ్ధిదారులు అర్థం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రతి కుటుంబానికి అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే దళితబంధు రెండో విడుత నిధులు రావట్లేదని తెలిపారు. నియోజకవర్గంలోని దళితబంధు లబ్ధిదారులందరి కోసం పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించగా, వారు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

హరిహరనగర్ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ ప్రతినిధులు

కలెక్టరేట్, అక్టోబర్ 28 : నగరంలోని 17వ డివిజన్ పరిధిలో గల హరిహరనగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని సోమవారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎడమ అజయ్‌కుమార్‌రెడ్డి, అధ్యక్షుడిగా పీచర విష్ణుప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా ముద్రగడ మురళీకృష్ణ, ధ్యావ రమణారెడ్డి, ప్రధానకార్యదర్శిగా తివిరిశెట్టి సతీశ్, సహాయ కార్యదర్శులుగా రేవోజు రాఘవాచారి, తిప్పిరెడ్డి సంపత్‌రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శులుగా ఎడ్ల రవీందర్‌రెడ్డి, మోతె జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా పచ్చునూరి రాజేందర్, ముఖ్య సలహాదారులుగా అంబటి వేణుకుమార్, రామ్‌కిషన్‌రావు, కార్యవర్గ సభ్యులుగా పోతుగంటి భీష్మాచారి, పెద్ది శ్రీనివాస్, పల్లె సంపత్, అబిడి శ్రీనివాస్‌రెడ్డి, తోట హరికిషన్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, దూస శ్రీనివాస్, రాజామనోహర్‌రెడ్డి ఎన్నికైనట్లు నూతన అధ్యక్షుడు విష్ణుప్రసాదరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

శంకరపట్నం, అక్టోబర్ 28 : మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు పిలుపునిచ్చారు. మాలల మహా పాదయాత్ర నవంబర్ 9న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రవేశించనుండగా, సోమవారం మాల మహానాడు మండలాధ్యక్షుడు కత్తెరమల్ల కిష్టస్వామి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి వాల్ పోస్టర్, కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఎలుక ఆంజనేయులు, కాపర్తి మురళీ మోహన్, బూర్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న భూసమస్యలు.. వెల్లువలా ఫిర్యాదులు

- అధికారుల తీరుపైనా అనేకం
- ఉన్నతాధికారులు స్పందిస్తేనే పరిష్కారం
- ప్రజావాణిలో గోడు వెల్లబోసుకున్న ప్రజానీకం

కలెక్టరేట్, అక్టోబర్ 28: రోజురోజుకు పెరుగుతున్న భూసమస్యలపై కొద్ది మాసాలుగా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సోమవారం 50 నుంచి వంద వరకు తమ సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు వస్తున్నాయి. కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరుపకుండా, కక్కుర్తితనంతో వ్యవహరిస్తూ, తహసీల్దార్లను తప్పుదోవ పట్టిస్తుండడంతో రైతులు కలెక్టర్ వద్దకు క్యూ కడుతున్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తంగా 184 దరఖాస్తులు రాగా, అధికారుల తప్పిదాలతో ఇబ్బందులు పడుతున్న రైతుల నుంచి 58 దరఖాస్తులు వచ్చినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే, ధరణి ఆపరేటర్ల తప్పిదాలు కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుండగా, ఫిర్యాదులు పెరుగుతున్నాయి. రైతులకు ఉన్న భూమి కంటే అదనంగా, లేదా తక్కువగా భూమి ఉన్నట్లు చూపుతూ తప్పుడు ఎంట్రీలు చేయడంతో ఆర్ఎస్ఆర్ సమస్య ఉత్పన్నమై, పరిష్కారం కోసం అన్నదాతలు కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరముందనే అభిప్రాయాలు రైతుల నోట వెలువడుతున్నాయి.

కలెక్టర్ ఎదుట గోడు వెల్లబోసుకుంటున్న కనకయ్య కుటుంబ సభ్యులు

ఇంటిళ్లిపాది వచ్చి.. కలెక్టర్ ఎదుట మోకరిల్లి

జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, వ్యవసాయ భూమి కోల్పోతున్న తమకు న్యాయం చేయాల్సిన అధికారే అన్యాయం చేస్తున్నాడని ఆరోపిస్తూ, ఓ రైతు కుటుంబం సోమవారం ప్రజావాణికి తరలివచ్చి, కలెక్టరేట్ ఎదుట మోకరిల్లింది. తమకు న్యాయం చేయాలని వేడుకున్నది. వివరాలు వారి కథనం ప్రకారం.. శంకరపట్నం మండలం కొత్తగట్టు హామ్లెట్ గొల్లపల్లి గ్రామానికి చెందిన చెంచు కనకయ్యకు మొలంగూరు గ్రామశివారులో ఎకరం తొమ్మిదిగుంటల భూమి ఉండగా, అందులోనే రెండు గదుల ఇల్లు నిర్మించుకుని, నివాసముంటున్నాడు. మిగతా భూమిలో వ్యవసాయం సాగుచేస్తున్నాడు. ఇందులో నుంచి జాతీయ రహదారి 563 నిర్మాణంలో భాగంగా 12 గుంటల భూమి కోల్పోయాడు. ఈ భూమిని రెవెన్యూ అధికారులు నిర్ధారించి, పరిహారం విలువ ప్రకటించాల్సి ఉంది. సాగు భూమికి ఓ రేటు, బీడు భూమికి మరో ధర నిర్ణయించే క్రమంలో పరిశీలించిన గిర్దావర్.. బీడు భూమిగా ఉన్నతాధికారులకు నివేదించారని, అంకతి శ్రీనివాస్, కొండి నీరజ ప్రోద్బలంతోనే తమ భూమికి తక్కువ పరిహారం వచ్చేలా తప్పుడు నివేదిక అందజేశాడని కనకయ్య ఆరోపించారు. తాము అధికారిని నిలదీస్తే బెదిరింపులకు గురిచేశాడని, తమ అంతుచూస్తానంటూ కేసు పెడుతానని వేధిస్తున్నాడని కలెక్టర్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఫిర్యాదు పరిశీలించిన కలెక్టర్ విచారణకు ఆర్‌డీవోను ఆదేశించడంతో శాంతించారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

నగరంలో ర్యాలీగా వస్తున్న ప్రసన్న హరికృష్ణ

కార్పొరేషన్, అక్టోబర్ 28: పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఒక విద్యావేత్తగా, ఒక ఉన్నత ఉద్యోగిగా పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, వారి తరపున శాసనమండలి వేదికగా బలంగా గళం వినిపిస్తానని పేర్కొన్నారు. సోమవారం ఉదయం గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగానికి రాజీనామా చేసిన అనంతరం ఆయన కరీంనగర్‌కు చేరుకున్నారు. భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఎన్‌టీఆర్ విగ్రహం నుంచి పద్మనాయక కల్యాణ మంటపం వరకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ, మంచి రాజకీయాలు అందించాలన్న ఉద్దేశంతోనే తాను 19 ఏళ్ల సర్వీస్‌ను కూడా వదులుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చానన్నారు. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, విద్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒకవైపు ఉండగా, అదే విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం ఉన్న ఉద్యోగాన్ని వదులుకొని ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.సురేందర్‌రెడ్డి, తెలంగాణ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, టీఎన్జీవో కళాశాల విద్యా నాన్ టీచింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు అసంపల్లి నాగరాజు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 28: రౌడీషీటర్లు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించవద్దని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ హెచ్చరించారు. సోమవారం వీణవంక మండలంలోని రౌడీషీటర్లను ఏసీపీ కార్యాలయానికి పిలుపించుకొని పలు సూచనలు ఇచ్చారు. చట్టానికి లోబడి నడుచుకోవాలని, లేకపోతే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిశోర్, వీణవంక ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది, రౌడీషీటర్లు ఉన్నారు.

ఉద్యోగులను మభ్యపెడుతుండడం దారుణం

కలెక్టరేట్, అక్టోబర్ 28 : ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సాకు చూపుతూ, మభ్యపెడుతుండడం దారుణమని తెలంగాణ ప్రభుత్వోద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి వెగ్గలం మనోహర్ విమర్శించారు. సోమవారం నగరంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఉద్యోగ, పెన్షనర్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెండు డీఏలు విడుదల చేయాలన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రతినిధులు మురళీధర్, ముక్కెర విజయ్, తాండ్ర విష్ణు, పరశురాములు, దేవయ్య, శ్రీపాల్‌రెడ్డి, మెతుకు శ్రీనివాస్, వెంకటరెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

పొన్నం.. ఎమ్మెల్యే కరీంనగర్‌కా?.. హుస్నాబాద్‌కా?

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, ఆగస్టు 28 : మంత్రి పొన్నం ప్రభాకర్.. కరీంనగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేనా..? లేక హుస్నాబాద్‌కా..? అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ప్రశ్నించారు. మా ప్రాంతంలో కరీంనగర్ ప్రాంత నేతల ఆధిపత్యం ఎందుకు అని, హుస్నాబాద్ ప్రాంత నాయకులకు చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసమన్నారు. సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ కనీసం ఒక లారీ ధాన్యం సేకరించి మిల్లులకు పంపించిన దాఖలాలు లేవని తెలిపారు. హుస్నాబాద్‌లో మాతా శిశు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని, గౌరవెల్లి కాలువ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్తపెల్లి నుంచి హుస్నాబాద్ రహదారికి మూలమలుపులు సరిచేయాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. పొన్నం హుస్నాబాద్ నుంచి గెలిచినప్పటికీ కరీంనగర్ నుంచి గెలిచినట్లుగా ప్రజలు అపోహపడుతున్నారన్నారు. కరీంనగర్ వాళ్లను హుస్నాబాద్‌కు పదేపదే రప్పించి ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన విఫలమయ్యారన్నారు. చిగురుమామిడి ప్రాంతంలో కెనాల్ నిర్మాణం కోసం సర్వే చేయడం జరిగిందని, గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయిందన్నారు. ఇందులో భూమిని కోల్పోయిన రైతాంగానికి ఎకరానికి రూ.11లక్షలు మాత్రమే ఇస్తారనే ప్రచారం జరుగుతున్నదని, అదే జరిగితే చాలా అన్యాయమన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగా ఎకరానికి రూ.30 లక్షలు ఇవ్వాలని, 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ఇస్తానన్న పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 28: గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా మండలంలోని ఊటూర్ గ్రామంలో పర్యటించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని, అర్హులైన పేదలకు ఇండ్లు అందిస్తామన్నారు.

పాఠశాలల ఆధునీకరణకు నిధులు

తిమ్మాపూర్, అక్టోబర్28: నియోజకవర్గంలోని తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేసి ఆధునీకరించేందుకు ప్రభుత్వం నుంచి రూ.4.90కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయా మండలాలకు సంబంధించిన పంచాయతీరాజ్ అధికారులతో ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. టెండర్లు పిలిచి పనులను ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

వంతెన నిర్మాణం కోసం స్థల పరిశీలన

గన్నేరువరం, అక్టోబర్ 28 : మండలంలోని చొక్కరావు పల్లి వద్ద మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం కలెక్టర్ పమేలా సత్పతి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చొక్కరావుపల్లి నుంచి ఖాజీపూర్ వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మూడు మండలాల ప్రజలకు 12కిలోమీటర్ల దూరభారం తగ్గుతుందన్నారు. అంతకుముందు మండలంలోని మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.

అక్షర స్కూల్ విద్యార్థినులకు ఎమ్మెల్యే అభినందనలు

విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు, అక్టోబర్ 28 : ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన ఎస్‌జీఎఫ్ జోనల్‌స్థాయి కరాటే పోటీల్లో పలు విభాగాల్లో బంగారు పతకాలను సాధించిన రామడుగు మండలం గోపాల్‌రావుపేట అక్షర హైస్కూల్ విద్యార్థినులను సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించాలని సూచించారు. ఇక్కడ పాఠశాల కరాటే మాస్టర్ సుంకె రాజు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపీట: ఎమ్మెల్యే మేడిపల్లి

రామడుగు, అక్టోబర్28 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం దాతల సహకారంతో అందించిన షూ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికోసం పాటుపడతామన్నారు. ప్రధానోపాధ్యాయుడు అంబటి వేణుకుమార్ విజ్ఞప్తి మేరకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. అంతకుముందు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే మండలంలోని కొక్కెరకుంట, రంగశాయిపల్లి, దత్తజిపేట, లక్ష్మీపూర్, గుండి, షానగర్, దేశరాజ్‌పల్లి, వెలిచాల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కార్యక్రమాల్లో రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌విండోల చైర్మన్లు వీర్ల వెంకటేశ్వరరావు, వొంటెల మురళీకృష్ణారెడ్డి, గోపాల్‌రావుపేట ఎంసీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల, తహసీల్దార్ వెంకటలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ అరుణ్‌కుమార్, ఎంపీవో శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

తిమ్మాపూర్, అక్టోబర్ 28: ఇందిరానగర్ గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మెంగాని రమేశ్ నూతనంగా నిర్మించిన బాక్స్ క్రికెట్ స్టేడియంను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి నాయకులతో కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మాతంగి లక్ష్మణ్, పాశం అశోక్‌రెడ్డి, రాంకిషన్, దుర్గేటి లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, బోయిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అరుంధతీ కల్యాణ మండపాన్ని అప్పగించాలి

తిమ్మాపూర్, అక్టోబర్ 28: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వ నిధులతో పాటు సొంత ఖర్చులతో ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన నిర్మించిన అరుంధతీ కల్యాణ మండపాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వాధీనం చేసుకుని, దళితులు ఫంక్షన్లు చేసుకోకుండా చేస్తున్నారని దళిత సంఘాల నాయకులు బోయిని కొమురయ్య, వంతడ్పుల సంపత్, మాతంగి లక్ష్మణ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. అరుంధతీ మండపాన్ని ఎమ్మెల్యే అనుచరులు సెటిల్మెంట్ల అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. దళితులమే కమిటీ వేసుకుని దానిని నిర్వహించుకుంటామని తెలిపారు. రెండు రోజుల్లో దళితులకు అప్పగించకపోతే తామే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పాశం అశోక్‌రెడ్డి, సాయిళ్ల కొమురయ్య, కనుకం కొమురయ్య, ఖమ్మం కృష్ణ, బోయిని తిరుపతి, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'సుడాతో పంచాయతీలకు ఉరి'

రామడుగు, అక్టోబర్ 28 : రామడుగు మండలాన్ని సుడా పరిధిలోకి తెస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోతో గ్రామ పంచాయతీల మెడకు ఉరిపడినట్లయిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక మునీందర్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు పర్లపెల్లి మహేశ్‌తో కలిసి ఆయన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ, ప్రభుత్వం పల్లెలను సుడా పరిధిలో చేర్చి పన్నుల భారంతో ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని ఎడల గ్రామ గ్రామాన ఆందోళనలు చేపడతామన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

కావలెను

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనివేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912
NTK-335404

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

కలెక్టరేట్, అక్టోబర్ 28: ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు ఓటరు జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గానికి సంబంధించి ఉమ్మడి జిల్లాల్లోని ఏఈఆర్‌వోలు, ఎంపీడీవోలు, ఎంఈవోలతో కలెక్టరేట్ సమావేశమందిరంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు నమోదులో వారి స్థానికత, ఉపాధ్యాయుల సర్టిఫికెట్ ధ్రువీకరణలో నెలకొన్న సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో మూడు ఇసుక రీచ్‌లు

ముకరంపుర, అక్టోబర్ 28: వినియోగదారుల అవసరాల దృష్ట్యా జిల్లాలో మూడు రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ అనుమతించింది. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశంలో ఇసుక రీచ్‌లపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి రీచ్‌లో 25వేల క్యూబిక్ మీటర్లు, మానకొండూరు మండలం లింగాపూర్ రీచ్‌లో 60వేల క్యూబిక్ మీటర్లు, వెల్ది రీచ్‌లో ఉన్న 30 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక్కడి రీచ్‌ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇసుక రవాణాకు అనుమతించినట్లు తెలిపారు. మిగిలిన రీచ్‌లలో నీరు ఉన్నందున నవంబర్ 15తర్వాత కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. సమావేశంలో మైనింగ్, భూగర్భజలశాఖ, నీటిపారుదల శాఖ, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు అపహరణ

జమ్మికుంట, అక్టోబర్ 28: పట్టణంలో సినీ ఫక్కీలో మోసం జరిగింది. పింఛన్ అప్‌డేషన్ పేరిట వృద్ధురాలి మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసు అప